



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | అనంతపురం | సంచిక : 270 | గురువారం 09 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## ఇజ్రాయిల్ బరితెగింపు

- 24 గంటల్లోనే లెబనాన్‌పై భీకర దాడి
- 254 మంది మృతి

**టెహ్రాన్, సూర్య వాస్తవం:** అనుకున్నంతా జరిగింది. కాల్పుల విరమణ ఒప్పందం పరిధిలోకి లెబనాన్ రాదని వాదిస్తూ వచ్చిన ఇజ్రాయిల్ బరితెగించింది. ఒప్పందం కుదరిన 24 గంటల్లోనే లెబనాన్‌పై భీకర దాడికి దిగింది. బుధవారం రాత్రి పది నిమిషాల వ్యవధిలోనే లెబనాన్‌లోని పలు ప్రదేశాలపై వందకు పైగా వైమానిక దాడులు చేసింది. . ఇజ్రాయిల్ చేసిన ఈ భయానక దాడిలో 254 మంది మృతి చెందినట్లు 'ఆల్ జజీర' తెలిపింది. లెబనాన్ అధికారవర్గాలను ఉటంకిస్తూ ప్రచురించిన కథనంలో ఈ దాడుల్లో 1,165 మందికి పైగా గాయపడ్డారని, వీరిలో పలువురి పరిస్థితి ఆందోళన కరంగా ఉందని పేర్కొంది. దీంతో ఇరాన్ హర్మ్యూజ్ జలసంధిని మరోమారు మూసివేసింది. కాల్పుల విరమణ ఒప్పందానికి భిన్నంగా ఇజ్రాయిల్ చేసిన దాడులకు నిరసనగా జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. నిజా నికి అంతకు కొన్ని గంటల ముందే ఇరాన్ ఈ మేరకు ప్రకటించింది. బుధవారం ఉదయం నుండి లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రస్తావిస్తూ వాటిని


2లో

# 22ఎ ఇనాం భూముల తొలగింపు

- వచ్చే మార్చి నాటికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ
- రెవెన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



2లో




### కేరళం, అస్సాం, పుదుచ్చేరిల్లో

## నేడు పోలింగ్

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కేరళం, అస్సాం, పుదుచ్చేరిల్లో గురువారం పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కేరళంలో మొత్తం 140 స్థానాలకు ఎన్నికలను ఒకే దశలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మొత్తం 883 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 2.71 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్‌కు అనుమతిస్తారు. ఇక్కడ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు తలపడుతున్నాయి. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో 30 స్థానాలకు గురువారం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇక్కడ 9 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఈశాన్య రాష్ట్రం అస్సాంలో 126 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. 2.4 కోట్లకు పైగా ఓటర్లు బిజెపి ప్రభుత్వ భవిష్యత్‌ను నిర్ణయించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకే అస్సాంలో ఓటింగ్‌కు అనుమతించనున్నారు. ఈ మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న వెల్లడిస్తారు.

### రాష్ట్ర ప్రయోజనాల కోసమే

## మావిగన్

- మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**అమరావతి, సూర్యవాస్తవం:** రాష్ట్ర ప్రయోజనాల కోసమే మావిగన్‌ను సూచించామని, దానివల్ల రాష్ట్ర ప్రజలపై ఎటువంటి రుణభారమూ పడదని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం స్థానిక నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలిరోజు నుండే మావిగన్ కారిడార్ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్కడ రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని సదుపాయాలూ వస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పోర్టు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రూ.110 కిలోమీటర్ల జాతీయ రహదారి ఉందని అన్నారు. దీనివల్ల రాజధాని

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# విద్యార్థులే దేశ భవిష్యత్తు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**విశాఖపట్నం, సూర్యవాస్తవం:** విద్యార్థులే దేశ భవిష్యత్తు అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సమాజం కోసం ఆలోచిస్తూ బాధ్యతతో పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసం గించారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. సిఆర్.రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్, సివి.రామన్ వంటి మహనీయులు తమ మేధస్సుతో ఈ విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, అలాంటి గొప్ప వారసత్వాన్ని కొనసాగించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశ జీవితంలో అత్యంత ముఖ్యమైందని, ఇదే భవిష్యత్తు దిశను నిర్ణయించే కాలమన్నారు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, సమాజానికి ఉపయోగపడే బాధ్యత విద్య అందిస్తుందని తెలిపారు. ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు ఉందని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జ్ఞానదీపంగా ప్రకాశిస్తూ నిలవాలని, ప్రతి రంగంలో విద్యార్థులు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తన స్నేహితుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇక్కడే అణు భౌతిక శాస్త్రంలో ఉన్నత విద్య అభ్యసించాడని, ఈ విశ్వవిద్యాలయంలోని ఆచార్యుల గొప్పతనం గురించి ఆయన ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. యువత ధైర్యంగా కలలు కనాలని, నిరంతర కృషి, నిబద్ధతతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. భగత్‌సింగ్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజం కోసం జీవించాల్సిన అవసరాన్ని వివరించారు. గుడ్డిగా ఏ సిద్ధాంతాన్నీ నమ్మవద్దని, మంచి లక్షణాలను గుర్తించి స్వీకరించాలని సూచించారు. భారతదేశం స్వయం సమృద్ధి దిశగా పయనిస్తోందని, విద్య, శక్తివంతం, ఆవిష్కరణల దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. యువత తమ జ్ఞానాన్ని, ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే పరిష్కార మార్గాలను కనుగొనేలా మలచాలని కోరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ గత పదకొండు నెలలుగా నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక, అవుట్‌రీచ్ కార్యక్రమాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించే కార్యక్రమాలను పాడేరు, పార్వతీపురం ప్రాంతాల్లో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## బాపట్ల జిల్లాలో నేడు ముఖ్యమంత్రి పర్యటన



**అమరావతి, సూర్యవాస్తవం:** బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం పర్యటించనున్నారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ రికార్డుల సవరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో నిర్వహించిన రీ-సర్వేలో జరిగిన పొరపాట్లను సరిచేస్తూ పారదర్శక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు మొత్తం 22.79 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలోని 16,816 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో పూర్తయింది. ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జనవరి నుంచి మార్చి వరకు 5,717 గ్రామాల్లో పెద్దయెత్తున పాస్ పుస్తకాలు పంపిణీ జరిగింది. ఏప్రిల్ 2027 నాటికి మరిన్ని పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. మొత్తం 62 లక్షలకు పైగా కొత్త పాస్ పుస్తకాలను అందించనుంది. బాపట్ల జిల్లాలో 8 మండలాల్లో 3,658 పాస్ పుస్తకాలు, వేమూరు నియోజకవర్గంలో 1,795 పాస్ పుస్తకాలను ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పంపిణీ చేయనున్నారు.

## ఇజ్రాయిల్ బరితెగింపు

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగిస్తే హర్మ్యూజ్‌ను మూసివేసి, ఒప్పందం నుండి బయటకు వచ్చేస్తామని హెచ్చరించింది. అయితే, ఈ హెచ్చరికను ఏమాత్రం ఖాతరు చేయకుండా ఇజ్రాయిల్ భీకర దాడులకు తెగబడింది. 1982 తరువాత లెబనాన్‌పై ఇదే అతి పెద్ద దాడి అని చెబుతున్నారు. దాడుల్లో లెబనాన్‌లోని ప్రముఖ మత పెద్ద సాదిక్ ఆలీ నబుల్సీ మరణించారు. లెబనాన్ రాజధాని బీరూట్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి.

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే మావిగన్

(మొదటిపేజీ తరువాయి)

శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అమరావతిలో కనీస మౌలిక వసతులకు రెండు లక్షల కోట్లు ఖర్చవుతాయని, ఎన్నేళ్లకు పనులు పూర్తవుతాయో కూడా తెలియదని అన్నారు. అప్పటికీ నిర్మాణ వ్యయం ఇంకా పెరుగుతుందని, దానివల్ల రుణమూ ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. అసలు రాజధాని ఎప్పటికి పూర్తవుతుందో తెలియదని అన్నారు. మావిగన్‌కు చంద్రబాబు ససేమిరా అంటున్నారని, కాంట్రాక్టర్లకు పెద్దఎత్తున మొబిలైజేషన్ అడ్వాన్సులు, వాటి నుండి కమీషన్లు పెద్దఎత్తున అందుతుండటమే దీనికి కారణమని అన్నారు. రాష్ట్ర అప్పులపై తప్పుడు సమాచారం ఇచ్చారని, శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. శాసనమండలిలో ప్రశ్నిస్తే తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. చట్టసభలో సభ్యులను తప్పుదోవపట్టించారని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన శాసనమండలి సమావేశాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర రుణాలపై ఆర్థికశాఖ ద్వారా తప్పుడు సమాచారం ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి చట్టసభకు తప్పుడు సమాచారం ఇస్తే అది ప్రభుత్వ ప్రతిష్టను మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తుందని అన్నారు.

## నీటిని కాపాడుకుందాం..!

**– ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్**



**బత్తలపల్లి, సూర్య వాస్తవం:** నీరు ఎక్కడ ఉంటే అక్కడ వ్యవసాయం మాత్రమే కాదు అభివృద్ధి కూడా కనిపిస్తుందని, అందుకే ఆ నీటిని మనం జాగ్రత్తగా కాపాడుకుందామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామంలో జలధార–నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు టిడిపి నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపిడిఓ, జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో చెరువుని ఎలా అభివృద్ధి చేసుకోవాలన్న అంశం గురించి సాగునీటి సంఘాల సభ్యులు, రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో రాయలసీమలో నీటి వనరులు చాలా తక్కువగా ఉండేవని... చెట్ల పెంపకం కూడా తక్కువగా కనిపించేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన నీరు – చెట్టు వంటి కార్యక్రమాలతో కొంతవరకు ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. ఆ తర్వాత హంద్రీనీవా కాలువను పూర్తి చేయడం ద్వారా అనేక ప్రాంతాలకు నీరు అందిందన్నారు. ఇప్పుడు కాస్తయినా నీటి సమస్య తీరిందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలనేనన్నారు. హంద్రీనీవా నీరు మన వరకు చేరాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని.. ఇలాంటి సమయంలో ఆ నీటిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని శ్రీరామ్ సూచించారు. అలాగే వర్షపు నీటిని కూడా మనం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నడిచే నీటిని పరిగెత్తించి... దానిని భూమిలో ఇంకే విధంగా చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు. ఒక చెరువుకి, ఒక కాలువకు నీరు చేరాలంటే మార్గమధ్యంలో ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ పనులు చేపట్టాలన్నారు. ఇందుకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, వందరోజుల యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం చెరువులు మాత్రమే కాకుండా..మన ప్రాంతంలో ఉన్న వాగులు వంకలు ఇలాంటివన్నిటిని నీరు పారే విధంగా మనం పనులు చేపట్టాలన్నారు. ఇందులో అధికారులతో పాటు సాగునీటి సంఘాలు, రైతులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని శ్రీరామ్ సూచించారు.

# 22ఎ నుంచి ఇనాం భూముల తొలగింపు

**అమరావతి, సూర్య వాస్తవం:** రాష్ట్రంలోని 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఎ నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖపై సమీక్షా సమావేశాన్ని ఆయన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం ఈ విషయం తెలిపారు. ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించనున్నారు. దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2019లో సర్వీస్ ఇనాం భూములకు సంబంధించి నాడు ఆర్డినెన్స్ జారీ చేసినప్పటికీ, తరువాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్డినెన్స్ మరుగున పడిందన్నారు. రాష్ట్రం లో వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వే (2.0)ను పూర్తి చేసి 1.12 కోట్ల కొత్త పట్టా దారు పాసు పుస్తకాలను రైతులకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

గత ప్రభుత్వం రీ సర్వే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాలు సష్టించిందన్నారు. రీ సర్వే 2.0లో భాగంగా ఇప్పటికి 6,976 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా, వీటితో 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందన్నారు. సర్వే పూర్తయిన మిగిలిన 1,259 గ్రామాలకు సంబంధించి 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి పంపిణీ చేయాలని ఆదేశిం చారు. అలాగే వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వేతో పాటు, పాసు పుస్తకాల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. దీని కోసం నెలవారీ లక్ష్యాలను సిద్ధం చేసుకుని కార్యాచరణ అమలు చేయాలన్నారు. జూలై తరువాత మార్చి లోపు 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. తప్పులకు ఆస్కారం లేకుండా పాసు పుస్తకాలివ్వాలని సిఎం సూచించారు.

**ఇంటి స్థలం పట్టా ఉంటే రిజిస్ట్రేషన్**

రాష్ట్రంలో 2016కు మందు ఏదైనా ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీంతో దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని, నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ కింద 13.59 లక్షల ఎకరాల భూమి ఉండగా, ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాలపై భూ యజమానులకు త్వరలో పూర్తిగా యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రతీ రెవెన్యూ రికార్డును డిజిటలైజ్ చేయాలని, భూ యజమానికి మొబైల్‌కి సాఫ్ట్ కాపీ పంపించాలని సూచించారు. ఈ కేవైసీ అనంతరం రికార్డులను బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రపర్చాలని ఆదేశించారు. భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి రికార్డ్ లాకింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించా లన్నారు. దీంతో యజమానికి తెలియకుండా రిజిస్ట్రేషన్ సాధ్యం కాదని తెలిపారు. ప్రజల భూములకు రికార్డ్ లాకింగ్ రక్షణ కవచంగా ఉంటుం దన్నారు. సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, మంత్రి అనగాని సత్య ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అమరావతి, సూర్య వాస్తవం:** యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి, మరింత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. నాగార్జున యూనివర్శిటీలోని డాక్టర్ హెచ్.హెచ్.డైక్ మన్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు అవకాశాలపై ఒకరోజు అవగాహన సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి, అనంతరం మంత్రి సవిత ప్రసంగించారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు ఏర్పాటుపై అగ్ర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు మేలు కలుగజేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంతకుముందు ప్రకృతి వ్యవసాయంతో ఎలా లాభాలు ఆర్జించ వచ్చో అవగాహన సదస్సు నిర్వహించారన్నారు. ఇప్పుడు ఉపాధి కల్పనపై మరో అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గీయుల పేదరికాన్ని పారదోలడానికి కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు.






**ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ వర్గీయులకు పెద్దపీట**

దేశ పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టడానికి సీఎ చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 22 నెలల కాలంలోనే ఏపీకి రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పార్కుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసే పెట్టుబడి దారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తోందన్నారు. తక్షణ అనుమతులకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయులకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అండగా నిలుస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువత డీపీఆర్ లతో ముందుకొస్తే, చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు, ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తామని మంత్రి సవిత తెలిపారు.

**యువతకు చంద్రబాబు ప్రాధాన్యం**

ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న ఒక రోజు సదస్సును ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన యువత, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యువతే భారత దేశ బలమని, వారి చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని అన్నారు. అందుకే సీఎం చంద్రబాబు అన్నింటా యువతకు ప్రాధాన్యమిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ల కంటే పారిశ్రామికవేత్తలుగా తోటి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలు గా మహిళలు రాణిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర ఈడబ్ల్యూఎస్ శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి కె.సునీత మాట్లాడుతూ, అగ్ర కులాల్లో పేదరికంతో బాధపడే వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ సీఈవో ఎం.విశ్వ, వీసీ గంగాధర్ రావు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు బుచ్చి రాంప్రసాద్, బ్రహ్మం చౌదరి, డైరెక్టర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## హస్తినకు దీదీ...

ఈ దేశంలో మహిళా ప్రధానమంత్రిగా ఏకైక నాయకురాలు ఇందిరా గాంధీ ఉండేవారు. ఆమె ఐరన్ లేడీగా బలమైన ముద్ర వేసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మమతా బెనర్జీ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆమెను ఎలాగైనా అధికారంలో నుంచి దించి కాషాయపు జెండా ఎగరేయాలని బీజేపీ ప్రతి వ్యూహాలతో ప్రయత్నాలు చేస్తోంది1966 నుంచి 1977 దాకా ఏకంగా 11 ఏళ్ళ పాటు కంటిన్యూస్ గా దేశాన్ని పాలించిన ఇందిర బలమైన నాయకురాలిగా జాతీయంగా అంతర్జాతీయంగా ఎదిగారు. ఇక 1980 నుంచి 1984లో మరణించేంతవరకు మరో అయిదేళ్ల పాటు ప్రధానిగా పాలించారు. మొత్తంగా 16 ఏళ్ల పాటు దేశాన్ని ఇందిరాగాంధీ ఏలారు. ఆమె తరువాత మరో మహిళ ఈ దేశంలో ప్రధాని పీఠం ఎక్కలేదు. అయితే ఇపుడు ఒక మహిళా నేత పేరు ఈ పదవి కోసం గట్టిగా వినిపిస్తోంది. ఆమె ఎవరో కాదు బెంగాల్ ప్రజల చేత దీదీ అని పిలిపించుకుని ముమ్మారు పశ్చిన బెంగాల్ కి ముఖ్యమంత్రిగా పనిచేసి వరుసగా నాలుగవ సారి గెలిచి రికార్డు బద్ధలు కొట్టాలని చూస్తున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ. బెంగాల్ లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత అభిషేక్ బెనర్జీ ఒక సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. కోల్ కటా మీదకు వస్తామని ఇళ్లలో దాడి చేస్తామని పాక్ పాలకులు అంటున్నారని కానీ తామే పాకిస్తాన్ మీదకు వెళ్ళి వారి సంగతి తేలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. మమతా బెనర్జీ ఇండియా కూటమి తరపున కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇది తప్పకుండా జరుగుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు. దీనిని బట్టి చూసిన వారు మమత ఇండియా కూటమి తరపున ప్రధాని అభ్యర్థిగా ముందుకు వస్తున్నారా అన్న చర్చిస్తున్నారు.మూడు సార్లు బెంగాల్ సీఎం గా ఉన్న మమత 2026 ఎన్నికల్లో కనుక గెలిస్తే 2029 నాటికి ఆమె జాతీయ రాజకీయాల్లోకి వస్తారు అన్న చర్చ సాగుతోంది. మమత చూపు అపుడు ఢిల్లీ మీదనే ఉంటుందని అంటున్నారు. ఆ మాటకు వస్తే చాలా కాలంగా మమత జాతీయ రాజకీయల మీద ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీగా ఉంది. ఆ తరువాత తృణమూల్ కాంగ్రెస్ ఉంటుంది. అందులో మరో బలమైన పార్టీగా డీఎంకే ఉన్నా కూడా సీనియారిటీ అనుభవం అన్నీ కలసి మమత ఇండియా కూటమి నాయకత్వాన్ని కోరుకుంటారు అని అంటున్నారు. బెంగాల్ లో విజయం తరువాత ఆమె ఇండియా కూటమి బాధ్యతలు తీసుకుని మోడీ సర్కార్ మీద గట్టిగా పోరాడుతారు అని అంటున్న ఇక మహిళా రిజర్వేషన్ అన్నది 2029 ఎన్నికల్లో గెలిచేందుకు తమ పార్టీకి ట్రంప్ కార్డు అవుతుందని బీజేపీ భావిస్తోంది కానీ అదే సమయంలో దేశంలో లోక్ సభ సీట్లు 840 దాకా పెరిగితే మాత్రం అందులో మూడవ వంతు మహిళా ఎంపీలే ఉంటారు అన్నది మరచిపోరారు. అలా లెక్క తీస్తే 280 దాకా ఎంపీ సీట్లు మహిళలకు దఖలు పడతాయి. దాంతో మహిళలు కూడా ప్రధాని పీఠం మీద గురి పెట్టేందుకు అవకాశాలు అధికం అవుతాయని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా లీడ్ తీసుకుని బీజేపీ మీద పోరాటానికి మమత సిద్ధం అవుతారు అని అంటున్నారు. ఇండియా కూటమి నుంచి రేసులో : ఆ విధంగా డైనమిక్ లీడర్ షిప్ ని ఆమె ఇస్తారని తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. 292 సీట్లు ఉన్న పశ్చిమబెంగాల్‌లో మాట్రిజ్ ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పోటీ అంచనాలు అందనంతగా ఉంది. తాజా సర్వేలో పార్టీలే షేక్ అయ్యే అభిప్రాయాలు ప్రజలు చెప్పారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 43 శాతం ఓట్లతో 140 నుంచి 160 సీట్లను గెలుచుకోగలదు. ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీ 41 శాతం ఓట్లతో 130 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. రాష్ట్రంలోని ఇతర పార్టీలు 16 శాతం ఓట్లతో 8 నుంచి 16 సీట్లు గెలుచుకోగలవు. పశ్చిమ బెంగాల్‌లో 148 సీట్లు గెలుచుకున్న పార్టీ అధికారంలోకి వస్తుంది. ఈ అభిప్రాయ సేకరణలో టీఎంసీకి 2 శాతం స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తక్కువగా ఉండటంతో ఎన్నికల చిత్రం ఏ క్షణంలోనైనా మారిపోవచ్చు. మమత తరువాత కీలక హోదాలో పార్టీలో ఉన్న అభిషేక్ బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు అంటే మమత కచ్చితంగా కాబోయే ప్రధానిగా ఇండియా కూటమి నుంచి రేసులో ఉంటారు అన్నది స్పష్టం అవుతోంది. ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు ఉంటే ఇండియా కూటమి సారధ్యం ఆమెకు దక్కడం కూడా కష్టమేమీ కాదు, మొత్తానికి ఇవన్నీ ఆలోచించే అభిషేక్ బెనర్జీ ఈ కామెంట్స్ చేసి ఉంటారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఇంట్లో కుస్తీ - బయట దోస్తీ


**తిరువనంతపురం-సూర్య వాస్తవం :** కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా ఎర్నాకుళంలో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొన్నారు. కేరళలో దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ఎల్‌డీఎఫ్ యూడీఎఫ్ పాలనలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అమిత్ షా పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు కేరళ వెలుపల దోస్తీ చేస్తూ, రాష్ట్రంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టడానికి కుస్తీ పడుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ రెండు కూటములు క్రమంగా క్షీణిస్తున్నాయని, కేరళ అభివృద్ధి కేవలం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయేతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.కేరళలోని సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ, శబరిమల అయ్యప్ప దేవాలయం విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన తీరును అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. దేవాలయంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ వ్యవహారంలో నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, భక్తుల మనోభావాలను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం భక్తుల పక్షాన ఉంటుందని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర పథకాలకు పేర్లు మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీరును ఆయన ఎండగట్టారు.ఈ సభలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్



బీజేపీ సీనియర్ నేత , జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అమిత్ షాకు ఘనస్వాగతం పలికిన విష్ణువర్ధన్ రెడ్డి, హోంమంత్రితో వేదిక పంచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. కేరళలోని స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార సరళిపై అమిత్ షా ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. రాబోయే నాలుగు రోజులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని, ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించాలని అమిత్ షా దిశానిర్దేశం చేసినట్లు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభ ఎర్నాకుళం , పరిసర నియోజకవర్గాల్లో బీజేపీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా క్రైస్తవ, హిందూ ఓటర్లను ఆకట్టుకునేలా అమిత్ షా చేసిన ప్రసంగం వ్యూ హాత్మకంగా ఉందని భావిస్తున్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనల వల్ల కేరళ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కింగ్ మేకర్ గా అవతరిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# కూటమి ధీమా వెనుక కథేంటీ

**ఒంగోలు-సూర్య వాస్తవం :** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అంటున్న చంద్రబాబు, పవన్.. వైసీపీ మళ్లీ రాదు గాక రాదు అని తెగేసి చెప్తున్నారు. వచ్చే టర్మే కాదు..రాబోయే 30ఏళ్ల వరకు కూడా వైసీపీకి అవకాశమే ఇవ్వము అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. థర్టీ ఇయర్స్ స్థిరమైన నాయకత్వం ఉండేలా ప్లాన్ చేస్తున్నామని అంటున్నారు సీఎ చంద్రబాబు. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, అసహనం కలిసి వస్తాయని వైసీపీ దింపుడు కళ్లం ఆశ పెట్టుకుని కూర్చుందని..అది జరగదని క్లియర్ కట్‌గా చెప్పేస్తున్నారు టీడీపీ అధినేత. గత ఎన్నికల కంటే కూటమి..ఎస్పెషల్‌గా టీడీపీ మెరుగైన స్థానంలో ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు చేసిన ఈ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చుట్టూ ఆసక్తికర చర్చ జరుగుతోందివైసీపీ మళ్లీ అధికారంలోకి రాదు. ఎలా పవర్‌లోకి వస్తారో చూస్తానంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిపీటెడ్‌గా కామెంట్స్ చేస్తున్నారు. ఓ రకంగా వైసీపీకి ఛాలెంజ్ కూడా చేస్తున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు కూడా సుత్తి లేకుండా సూటిగా చెప్పేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందన్న ఆశలు వద్దు. మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. అంత సీన్ కూడా లేదంటున్నారు.రాబోయే 30 ఏళ్ల పాటు స్థిరమైన నాయకత్వం ఉండేలా మాస్టర్ స్కెచ్ వేస్తున్నామని..అలా



అయితే ఏపీ డెవలప్‌మెంట్ అన్‌స్టాపబుల్ అన్నట్లుగా పరుగులు పెడుతుందని చెప్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకోవడానికే సమయం పడుతుందని..అలాంటిది ఏపీ మిగతా రాష్ట్రాలతో పోటీ పడేలా..దేశంలో అగ్రగామిగా నిలబడాలంటే..బలమైన, స్థిరమైన నాయకత్వం అవసరమని అంటున్నారుఅయితే ప్రభుత్వ వ్యతిరేకత మీదే వైసీపీ హోప్స్ పెట్టుకుందని ..కానీ అలా జరగనివ్వబోమని చెప్పడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. బాబు ఇంత ఔట్ రైట్‌గా ఓ కామెంట్ చేయడం అంటే ఆశామాషీ కాదు.

ఆయన థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పాలిటిక్స్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన నాయకుడు. అలాంటి చంద్రబాబు తమ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రాదు..రానివ్వమంటూ ధీమా వ్యక్తం చేయడం..ఇండైరెక్ట్‌గా ఫ్యాన్ పార్టీని ఛాలెంజ్ చేయడం పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారిందఇంతకు బాబు ధైర్యం వెనుకున్న రహస్యం ఏంటన్నదే డిబేట్ పాయింట్ అవుతుంది. అధికారంలో ఉండి..పైగా ఇంకో మూడేళ్ల పాలన మిగిలి ఉండగానే..వైసీపీ ఎత్తులను పసిగట్టడం ఒక ఎత్తు అయితే..వైసీపీ పెట్టుకున్న ఆశలు అడిఆశలు అవుతాయని చెప్పడం మరో ఎత్తు. అయితే బాబు ఇంత కాన్ఫిడెంట్‌గా ఉండటానికి రీజనేంటి అన్నదే చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బాబు..చాలా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కడా ప్రజా వ్యతిరేకత రాకుండా..ప్రతీ విషయంలో కేర్ తీసు కుంటున్నారు. ఎమ్మెల్యేల పనితీరు అయినా.. అభివృద్ధి విషయంలో అయినా..సంక్షేమ పథకాలు అమలులో అయినా..రాజకీయ విమర్శల్లో కూడా ఎక్కడా చిన్న మిస్టేక్ జరగకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రజా వ్యతిరేకత రాకుండా ప్లాన్ చేసుకోవడం ఒక ఎత్తు అయితే..ఎప్పటికప్పుడు ప్రజలు కూటమి ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు? ఏ విషయంలో అసంతృప్తిగా ఉన్నారని పబ్లిక్ పల్స్ తెలుసుకుంటున్నారు.

పైగా సంక్షేమ పథకాల విషయంలో ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత మరో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నారు. ఇప్పటికే కీలక పథకాలన్నింటిని గ్రౌండ్ చేశారు. మిగిలిన చిన్న చితక హామీలేమైనా ఉంటే ఎన్నికల నాటికి అవి కూడా ఇంప్లిమెంట్ చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ అన్ని విషయాలపై బేరీజు వేసుకుని.. క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నాకే చంద్రబాబు భరోసా పెరిగిందన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వైసీపీని టార్గెట్ చేస్తూ టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు అయితే ఏపీ పాలిటిక్స్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌కు దారితీశాయి.

## రోసనూరు-రాజుపాలెం గ్రామాలకు

# బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఎదురుచూపులు

- సూళ్లూరుపేట డిపో మేనేజర్‌ను కలిసిన గ్రామస్తులు
- నెలరోజులుగా ఎదురుచూపులు
- పెళ్లకూరు మండలం ప్రజలకు ఆర్టీసీ సేవలు అందించాలని డిమాండ్
- విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు



**పెళ్లకూరు - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని రోసనూరు, రాజుపాలెం గ్రామాలకు రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి తమ సమస్యను వినిపించారు.ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి మార్చి 7న పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి స్పందించి డిపో అధికారులతో మాట్లాడినట్లు గ్రామస్తులకు తెలిపారు. వారం రోజుల్లో బస్సు నడిపేలా షెడ్యూల్ రూపొందిస్తున్నామని, గ్రామస్తులు ఒకసారి డిపో మేనేజర్‌ను కలవాలని సూచించారు.దీనితో గ్రామస్తులు మార్చి 8న సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. వారం రోజుల్లో బస్సు నడపడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ నెలరోజులు గడిచినా ఇంకా బస్సు సేవలు ప్రారంభం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేయడం వల్ల అధిక ఖర్చు అవుతుందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితమని భావించి గ్రామస్తులు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. బస్సు సేవలు ప్రారంభమవుతాయని నమ్మి సహకరిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం తమను నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యంగా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు రవాణా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై మంగళవారం మరోసారి కొంతమంది గ్రామస్తులు సూళ్లూరుపేట డిపో మేనేజర్‌ను కలిసి అడగగా, షెడ్యూల్ సిద్ధం చేసి ఉన్నతాధికారుల అనుమతికి పంపించామని, అనుమతి వచ్చిన వెంటనే బస్సు నడుపుతామని ఆయన తెలిపారు.అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతను నెట్టివేయడం వల్ల సమస్య పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోసనూరు, రాజుపాలెం గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో రోసనూరు, రాజుపాలెం మాజీ సర్పంచ్ కొండూరు వెంకట రామరాజు, విన్నమల దామోదర్ రెడ్డి, కీర్తిపాటి శివాని, ముప్పాళ్ళ వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులో అరెస్టు అయ్యి విడుదలైన పోలంరెడ్డి శేఖర్‌రెడ్డికి పరామర్శ

### - నివాసానికి వెళ్లి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**పెళ్లకూరు– సూర్య వాస్తవం :**అక్రమ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డిని శ్రీకాళహస్తి వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నెలబల్లి లోని శేఖర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయనను కలిసి పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. రాజకీయ కక్ష సాధింపుతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆయన విమర్శించారు.న్యాయం చివరకు గెలుస్తుందని, ఇలాంటి కేసులకు భయపడకుండా ప్రజల కోసం పోరాటం కొనసాగించాలని సూచించారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## శింగనమల ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన వై.మౌనిక



**శింగనమల - సూర్య వాస్తవం:** శింగనమల ఎంపీడీఓగా వై.మౌనిక బుధవారం తన బాధ్యతలు చేపట్టారు.గత కొద్దిరోజుల క్రితం జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. గ్రూప్-2 నియామకాల్లో వై.మౌనికను జిల్లాకు కేటాయించారు. శింగనమల ఎంపీడీఓ స్థానం ఖాళీ ఉండటంతో ఆ స్థానంలో మొట్టమొదటి సారిగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కుప్పం సూర్య వాస్తవం:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 18, వార్డుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుల సూచనల మేరకు ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ జాకీర్, మరియు , వార్డు అధ్యక్షుడు ముజీబ్ ,నబి,బూత్ ఇంచార్జులు,ఖాసిం,
ఉమర్,జాలు,తదితరులు పాల్గొన్నారు

## వేసవి దుక్కులతో లాభాలు మెండు




**తొండూరు సూర్య వాస్తవం:** వేసవిలో దుక్కులు దున్నడం వల్ల అనేక ప్రయోజనాలుంటాయి. పంటల ఉత్పత్తి పెరగడంతోపాటు చీడ,పీడల బెడద ఉండదు. అంతేకాకుండా లోతు దుక్కుల వల్ల వర్షపు నీరు లోతుగా వెళ్లి పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. సాగుకు ముందస్తు ప్రణాళిక అవసరమని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతాంగం ఇప్పటి నుంచే సాగుకు సన్నాహాలు చేసుకుంటుంది. అయితే ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తే అధిక దిగుబడులు,మంచి లాభాలు పొందే అవకాశముంటుంది. భూసార పరీక్షలు,వేసవి దుక్కులు,చేను చదును,విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,ఎరువుల వాడకం,పంటకు అనుగుణంగా భూమిని సిద్ధం చేయడం,తదితర ప్రణాళికలను ముందస్తుగా తయారు చేసుకుంటే పంట పండించడానికి అదే మంచి మందు అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. తొలకరి వర్షాలు పడేవరకు వేచిచూసి ఖరీఫ్ పనులు ప్రారంభించుకునే కంటే ముందునుంచే సాగుకు సన్నద్ధమైతే సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చు.

## పిఈటి లు బహు శాస్త్ర కోవిదులు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మండలంలోని లింగాపురం వద్ద గల రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ లో బుధవారం ఘనంగా 2025-26 విద్యా సంవత్సరం ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ ను ఉన్నత విద్యా ఆర్ జే డి, కడప డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రారభించారు. ఈ సందర్బంగా వ్యాయమ శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పిఈటీ లు పాఠశాలల్లో కేవలం క్రీడలే కాకుండా వారు ఆరోగ్య విద్య, యోగ, నృత్యం, క్రమశిక్షణ, కవాతు వంటి అన్ని రకాలు తెలిసిన బహు శాస్త్ర కోవిధులని కొనియాడారు. అనంతపురం క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి పతకాలను అందచేసి అభినందించారు. వ్యాయామ విద్యార్థులు ట్రాక్ మరియు ఫీల్డ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజ్ కరెస్పాండంట్ శ్రీమతి మల్లెల ఉమా మురళీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రవి శంకర్, ప్రాజెక్ట్ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ పి. నరసింహ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ యు. వినోద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన మెడికల్ ఆఫీసర్ మహేష్ కుమార్



**పామిడి- సూర్యవాస్తవం:** పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి, మహేష్ కుమార్ బుధవారం నాడు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు అభివృద్ధి కమిటీ మెంబర్ చిలగల రాజగోపాల్ కలిసి ఆస్పత్రి అభివృద్ధి గురించి ఖాళీగా ఉన్న పోస్టుల గురించి వివరించడం జరిగినది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తగిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినారు వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లలో

# పోలీసుల నిఘా..!



**గంజాయి, మద్యం, పేలుడు పదార్థాలు,**
**అక్రమ నగదు రవాణాను అరికట్టడానికి ముమ్మర తనిఖీలు**
**అనంతపురం మూడవ పట్టణ సి.ఐ**
**రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు**

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, బస్సులు మరియు పార్సిల్ సర్వీసులపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో మూడవ పట్టణ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్ ఐ నరసింహ, ఈగల్ సెల్ అనంతపురం ఎస్సై హనుమంతు ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ డిటెక్షన్ జాగిలం "టైగర్" సహకారంతో తనిఖీలు మరింత సమర్థవంతంగా కొనసాగించారు. స్థానిక రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ మరియు పార్సిల్ కార్యాలయాల్లో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండీ అనంతపురం మీదుగా వెళ్తున్న ప్రశాంతి, కర్నాటక ఎక్స్ప్రెస్ రైళ్లలో ప్రయాణీకులకు ఇబ్బంది కల్గకుండా చెక్ చేశారు. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద లగేజీ బ్యాగులు, తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించారు. ప్రజలు కూడా గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని... ఎవరైనా మాదక ద్రవ్యాల సంబంధిత సమాచారం గమనించిన పక్షంలో వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



### పండగల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానం

### మనం మంచి చేశాం

# ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు


**కష్టాల్లో తోడున్న కార్యకర్తలకు**
**శిరస్సు వంచి నమస్కరిస్తున్నా**
**మళ్లీ జగనన్నను**
**ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన లక్ష్యం**
**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గ కౌన్సిలర్లకు,సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం బుధవారం పులివెందులలోని ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి వైఎస్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన పండుగల కార్యక్రమాలు కొనసాగాయి. ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడారు.?సన్మాన సభలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో లేకపోయినప్పటికీ గత రెండేళ్లుగా ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనా అదరక బెదరక వైఎస్సార్‌సీపీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తకు, నాయకునికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా నని భావోద్వేగంగా పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.జగనన్న హయాంలో గ్రామ స్థాయిలోనే సచివాలయాలు,ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌ల ద్వారా పాలనను ప్రజల చెంతకు చేర్చాం అని మనం ప్రజలకు మంచి చేశాం కాబట్టి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో 8 టీఎంసీలకే పరిమితమైన గండికోటలో జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక దాదాపు 1000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 26 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని తెలిపారు.?గతంలో4నుండి 5 టీఎంసీల నీటి నిల్వకే పరిమితమైన చిత్రవతిలో, 240 కోట్ల రూపాయలతో పునరావాస ప్యాకేజీ పూర్తి చేసి, ప్రస్తుతం 10 టీఎంసీల నీటిని నిల్వ చేస్తున్నామని వివరించారు. మనం ప్రజలకు మంచి చేశాం కాబట్టి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పులివెందులలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ (25 కోట్లు),హాకీ స్టేడియం,ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు మెడికల్ కాలేజీ వంటి అద్భుతమైన వసతులను నేటి ప్రభుత్వం వినియోగించుకోలేక పోతోం దని విమర్శిం చారు.అమరావతి పేరుతో భారీగా అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ బకాయిలు,ఫీజు రీయింబర్స్‌మెంట్,పంట బీమా వంటి ప్రజా ప్రయోజన పథకాలకు నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం లోనూ ఈ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కార్యకర్తలంతా ఏకతాటిపై నిలబడి వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు.ఎన్ని బెదిరింపులు వచ్చినా పార్టీ వెంటే నిలిచిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులోనూ మీకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రతి కౌన్సిలర్ కు సర్పంచ్లకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి స్వయంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్లు,ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అరటి రైతులు తీవ్ర సంక్షోభం-దయనీయ స్థితి

**తొండూరు సూర్య వాస్తవం:** అరటి రైతులకు అరణ్య రోదనగా మిగిలిపోయింది, సిరులు కురిపించిన పంట రైతన్న కంట కన్నీరు పెట్టిస్తోంది.అరటి రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. దిగుబడి బాగున్నా, టన్ను ధర ?26,000 నుండి ?5,000-?6,000 కు పడిపోవడంతో రైతులు పెట్టుబడి కూడా రాక కన్నీరు పెట్టుకుంటున్నారు. విదేశీ ఎగుమతులు తగ్గడం, దళారుల సిండికేట్, పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల ధరలు పడిపోయాయి. దీంతో తోటలను నరికేయాల్సిన పరిస్థితి వచ్చింది. పులివెందుల నియోజకవర్గంలో అంటేనే నాణ్యమైన అరటికీ చిరునామా. ఇక్కడి జీ-9 రకం అరటి పండ్లు విదేశాలకు ఎగుమతి అవుతాయి. కానీ ఇప్పుడు అదే అరటి.. రైతు కళ్లల్లో కన్నీరు తెప్పిస్తోంది. యుద్ధం సాగుతో వ్యాపారులు ఆడుతున్న మాయాజాలం.. అధికారుల నిర్లక్ష్యం వెరసి అన్నదాతలు రోడ్డున పడుతున్నారు. కోత కూలీ కూడా రాక పండించిన పంటను పశువులకు మేతగా వేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గం అరటి రైతులు దయనీయ స్థితి పై ప్రత్యేక కథనం.



# గ్రామ సర్పంచుల సేవలు ఎనలేనివి



**వేముల - సూర్య వాస్తవం:** గ్రామ సర్పంచుల సేవలు ఎనలేనివిని అలాగే సర్పంచుల పదవి విరమణ కావడం బాధాకరం గ్రామ అభివృద్ధి కావాలంటే ఒక సర్పంచ్ తోనే సాధ్యమని వైస్సార్సీపీ మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,జెడ్పిటిసి కొకటం వెంకట బయపురెడ్డి, మండల పరిశీలకుడు లింగాలరామలింగారెడ్డి వేల్పుల రాము వెంకటనారాయణ అన్నారు. ఈసందర్భంగా బుధవారం పులివెందుల పట్టణంలోని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ సమావేశానికి ఎంపీ వైస్అవినాష్ రెడ్డిఅధ్యక్షతన మండల సర్పంచ్లకు సన్మానం నిర్వహించారు. అనంతరం కొప్పుల గంగరాజు మాట్లాడుతూ తమ గ్రామంలోని చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ గ్రామ సర్పంచి విధుల పట్ల ఎన్ని ఒడిగిడుకులు వస్తున్న తమ ఇంట్లో ఆరోగ్య సమస్యలు, ఆర్థికంగా లోబడిన గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర సమస్యలు నెరవేర్చాలని తపనలతో తమ సొంత పనులను కూడా పక్కనపెట్టి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడి పని చేశామని తెలియజేశారు. అర్జున్ రామాంజనేయులు రెడ్డి చెన్నారెడ్డి లక్ష్మీదేవి వెంకటనారాయణమ్మ రంగనాథ మానస నాగ మణికంఠ రెడ్డి చిన్న వేమయ్య వెంకట శివ ప్రసాద్ రెడ్డి వడ్డారపు రాములమ్మ పార్వతమ్మ లక్ష్మీకాంతమ్మ శ్రీనివాసులు నిర్మల రామాంజనమ్మ .సర్పంచి పదవివని సర్పంచ్లు ముక్త కంఠంతో వారి సేవలను అందించారు. సర్పంచి నిధులతో గ్రామంల వారు చెప్పిన వాటిని పరిజ్ఞానంలోకి తీసుకొని పదవీకాలంలో నిధులు మంజూరైన వాటిని చెప్పిన విధంగా గ్రామ ప్రజల కోసం కృషి , నిధుల పట్ల జాప్యం కలిగితే ప్రస్తుతం ప్రభుత్వానికి అర్జీ రూపంలో నివేదిక అందించి గ్రామ అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. సర్పంచులు గ్రామాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండి పని చేశారని కొనియాడారు. ఇంకా, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలని, గ్రామ అభివృద్ధి కి మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం 16 గ్రామ పంచాయతీల సర్పంచులకు గాను 16మంది సర్పంచులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి అభినందించారు.ఇంకా ఏడు మంది గ్రామ సర్పంచ్లు హాజరు కాలేదు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, వేముల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ సెల్ కమీషనర్ ను కలిసిన ఎంఆర్ పిఎస్ నేతలు





**చిత్తూరు - సూర్య వాస్తవం:**

చిత్తూరు నగర కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కమిషనర్ జవహర్ ని శాంతపురం మండల ఎంఆర్ పిఎస్ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు,కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన పలు సమస్యలను ఎంఆర్పీఎస్ నాయకులు ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు మరియు విచారణలో జరుగుతున్న ఆలస్యం, అలాగే హాస్టల్స్‌లో శుభ్రత మరియు నిర్వహణా లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖలు మానిటరింగ్ సమావేశాలు సక్రమంగా నిర్వహించకపో వడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.అలాగే రామకుప్పం మండలం బందార్లపల్లి పంచాయతీ గడ్డూరు గ్రామానికి సంబంధించిన భూముల సమస్యను కూడా బందార్లపల్లి గ్రామస్తులు కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. తమ భూములను రక్షించి కాపాడాలని వినతిపత్రం అందజేశారు.దీనిపై స్పందించిన కమిషనర్ జవహర్ సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. మరియు ఎస్సీ,ఎస్టీ కేసులను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు హాస్టల్స్‌లో శుభ్రత, నిర్వహణపై క్రమం తప్పకుండా మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే భూముల సమస్యపై కూడా సమగ్రంగా పరిశీలించి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అధికారులు తమ విధుల్లో బాధ్యతతో వ్యవహరించి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎంఆర్పీఎస్ నాయకులు కోరారు రాష్ట్ర ఎస్సీ సెల్ కమీషనర్ జవహర్ ను కలిసినవారిలో కుప్పం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ వెంకటేష్, చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్, రామకుప్పం ఎంఎస్ పి నేత మండల ఇంచార్జ్ గోవిందప్ప, రామకుప్పం మండల అధ్యక్షులు జయప్ప మాదిగ సుబ్రహ్మణ్యం, అంజి, కనకమ్మ, సుగుణమ్మ, ఆదెమ్మ, శ్యామలమ్మ, మీనా, మురుగమ్మ, సుజాత, లక్ష్మమ్మ, ధన లక్ష్మమ్మ, మంగమ్మ,కుప్పం నియోజకవర్గ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు బందార్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెన్షనర్ల ఆశా జ్యోతి నకార

# 112వ జయంతి వేడుకలు



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వ పెన్షనర్ల భవనంలో ప్రెసి డెంట్ అబూబాకర్,కోశాధికా రి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వ ర్యంలో డి.ఎస్.నకార 112 వ జయంతి ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో నకా ర చిత్ర పటానికి కోశాధికారి ప్రెసిడెంట్ అబూబాకర్,జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.మరియు ముఖ్య అతి థిగా విశ్రాంత డాక్టర్ కృష్ణ గో పాల్ రెడ్డి కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నాము.కేక్ లు ఒకరి కొకరు తినిపించు కున్నారు.డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఒకసారి నకారని స్మరించుకుని,పదవీ విరమణ చేసిన వారికి నిజ మైన నాయకుడు.ఈయన 08.04.1914లో ముంబాయి లో జన్మించారు.ఈయన 19 37లో సివిల్ పరీక్షలో ఉతీర్ణు లై,కేంద్ర ప్రభుత్వ రక్షణ అకౌం ట్స్ సర్వీస్ లో చేరారు.ఆయ న దాఖలు చేసిన పిటీషన్ పై 1982 డిసెంబర్ 17న సుప్రీంకో ర్టు పింఛన్ అనేది ప్రభుత్వ,ద యా దాక్షిణ్యం కాదని,అది ఉ ద్యోగి హక్కు అని చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది అని కోశాధికా రి జెన్నే కుల్లాయిబాబు తెలి పారు.ఈ కార్యక్రమంలో ప్రెసి డెంట్ అబూబాకర్,విశ్రాంత కృష్ణ గోపాల్ రెడ్డి,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,నారా యణరెడ్డి,సెక్రెటరీ రామ్ మోహన్,వెంకట సుబ్బమ్మ, విజయ లక్ష్మీ,శకుంతలమ్మ, వెంకటేష్, దేవదాస్,శామ్యూ ల్,చెన్నారెడ్డి,స్వామిదాస్,మా బు సాబ్,గోవిందు మొదలగు వారు పాల్గొన్నారు.



### పదవి ఉన్న లేకున్నా

# ప్రజా క్షేమమే మా లక్ష్యం

### వైకాపా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం

**పులివెందుల - సూర్య వాస్తవం:** పదవులు ఉన్న లేకున్నా ప్రజాక్షేమమే లక్ష్యంగా వైకాపా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళతామని వైయస్సార్ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్. రసూల్ జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలర్ల సర్పంచుల ఆత్మీయ కార్యక్రమంలో భాగంగా,వైసీపీ గౌరవ సర్పంచ్ మరియు కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వైయస్సార్ రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓతూర్. రసూల్ జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా పలు సర్పంచ్లకు దుషాలవలతో సన్మానం చేసారు. వివరాలోకి పోతే గునకనపల్లె సర్పంచ్ కాకర్ల రఫీ, మురారిచింతల సర్పంచ్ పైడిపాల సాహిరా, లింగాల సర్పంచ్ కులాయమ్మ. టి. యలమార్ సర్పంచ్ పి. లతీఫా ఎరిపల్లె సర్పంచ్ యల్. మలెశ్వర్ రెడ్డి మరియు కే. విజయకుమార్ రెడీ లకు ఓ. రసూల్ దుశాలవలతో వారికి సన్మానించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి మి సేవలు అమోఘం అని రబోవు కాలంలో మీరు ఇంకా ఎన్నో పదోన్నతి పదవులు చేపట్టాలని వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి అదేశలను అనుసరిస్తూ మన యం.పి అవినాష్ రెడ్డి నాయకత్వన్ని బలపరిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్,షఫీ, అక్బర్, ఇబ్రహీం, ముహమ్మద్, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి లక్ష్యం


### చెరువుకి నీటిని విడుదల చేసిన తెలుగు యువత అధ్యక్షుడు పేర్ల కళ్యాణ్ కుమార్ రెడ్డి



**వేముల - సూర్య వాస్తవం:** రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని 'రాజులు'గా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం వేముల మండలం టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం వేముల చెరువుకి నీటిని విడుదల చేసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి సోదరుడి కుమారుడు వేముల మండలం తెలుగు యువత అధ్యక్షుడు పేర్ల కళ్యాణ్ కుమార్ రెడ్డి...లి నీటిని విడుదల చేశారు వేముల చుట్టుపక్కల గ్రామాలకు మరియు పంటలకి నీటి కొరత అనేది లేకుండా చేస్తాము అని హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఉరవకొండలో ఆర్థికమంత్రి

## పయ్యావుల కేశవ్ పర్యటన అభివృద్ధి పనుల సమీక్ష



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన అన్నా క్యాంటీన్ భవనాన్ని మంత్రి స్వయంగా సందర్శించి, పనుల నాణ్యతను మరియు సౌకర్యాలను పరిశీలిస్తారు. వెలుగు వీవోఏలకు సంబంధించి సుమారు 200 మందికి ప్రభుత్వం తరపున సెల్ ఫోన్లను అందజేస్తారు. ఇది వారి పనితీరును మరింత మెరుగుపరచడానికి దోహదపడుతుంది. పట్టణంలోని చెరువు కట్ట నుంచి కనేకల్ క్రాస్ వరకు చేపట్టిన సిమెంటు రోడ్డు పనులను మంత్రి తనిఖీ చేయనున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది.? మంత్రి పర్యటన ద్వారా స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు, కొనసాగుతున్న అభివృద్ధి పనులకు మరింత వేగం లభిస్తుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అటు పేదల ఆకలి తీర్చే పథకాలతో పాటు, ఇటు మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

### నూతన మసీదు రిజిస్ట్రేషన్ కమిటీల నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి

## జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్



**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న నూతన మసీదు రిజిస్ట్రేషన్ కమిటీల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.చిత్తూరు జిల్లాలోని మస్జిద్ ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుండి పొందుతున్న మస్జిద్ కమిటీలు తమ యొక్క మసీదు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని జిల్లా వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.తమ మసీదు సంబంధించిన భూమి పత్రాలతో హాజరై మసీద్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కావలసిన వివరాలు దాఖలు పరుచుకోవాల్సిందిగా కోరారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యదర్శి విజయవాడ వారు జారీచేసిన నోటీసు ప్రకారం ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 25 లోపు పూర్తి చేసుకోవాల్సిందిగా కోరారు.

## హరిహర పుత్ర అయ్యప్పకు విశేష పూజలు



**సింహాద్రిపురం సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయ అస్తమానంగురుస్వామి చంద్రశేఖర్ రెడ్డి అర్చక స్వామి.మధుసూదన్ పంచామృతఅభిషేకపూజలునిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆకుల బుద్ధన్నవారి ఆంజనేయులు లక్ష్మీదేవి,అయ్యప్ప స్వామిభక్తులు వెంకటంపల్లిరవి కిశోర్ రెడ్డివెంకటరెడ్డి ,శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తకి అండగా ఉంటాం

### డాక్టర్ సాకే శైలజనాథ్



**శింగనమల - సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో శింగనమల మండలం శింగనమల పంచాయతీ లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ముఖాముఖి నిర్వహించారు. పంచాయతీ పరిధిలో గల నాయకులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరంధామ రెడ్డి, బొమ్మన శ్రీరామి రెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, నియోజకర్గ యూత్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ఉట్టి కాటమయ్యా, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు,పంచాయితీ అధ్యక్షులు బెస్త గోపాల్, వడ్డే మల్లి, పర్వతయ్య, మహమ్మద్ హుస్సేన్, మైనార్టీ సంఘం అధ్యక్షులు అబ్దుల్లా, ఆటో దావూద్, అలీ చింటూ రాయల్, బెస్త ప్రసాద్, సాయినాథ్, మసూద్ వలి, కులశేఖర్, నవీన్ కుమార్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి

**వేంపల్లె - సూర్య వాస్తవం**

వేంపల్లి కు చెందిన బ్రహ్మదేవుని ధర్మారెడ్డి, కళ్యాణి దంపతుల కుమారుడు కోటిరెడ్డి,నంద్యాల కు చెందిన ప్రవల్లికా రెడ్డిల వివాహం బుధవారం వేంపల్లి మధు రెడ్డి కన్వెన్షన్ హాల్లో వైభవంగా జరిగింది.రాజ్యసభ మాజీ సభ్యులు,,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,పులివెందుల నియోజకవర్గపు సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి,నామా వినయ్ తదితరులు నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం అన్నిటికంటే పవిత్రమైనదని,దీనికి వివాహం చట్టబద్ధత,సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

### రాయలసీమ యువతకు

## బంగారు అవకాశం

### క్రీడా ప్రతిభను నిరూపించుకునే సమయం

**వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి**



**పులివెందుల- సూర్య వాస్తవం:** రాయలసీమ ప్రాంతంలో క్రీడా నైపుణ్యం కలిగిన యువతకు ఒక గొప్ప అవకాశం అందుబాటులో ఉంది. ఈ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతమైన యువకులు తమ క్రీడా సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ ఆదివారం పులివెందులలోని వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో రాయలసీమ క్రికెట్ టోర్నమెంటును జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారని,యువత ముందుకు రావాల్సిన సమయం రాయలసీమలో ఎన్నో క్రీడా ప్రతిభలు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు అందక చాలా మంది యువకులు వెనుకబడిపోతున్నారు. ఇప్పుడు లభించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని యువత తమ ప్రతిభను చూపించి రాష్ట్రం, దేశ స్థాయిలో రాణించాలని, యువత క్రీడల వైపు మరింతగా దృష్టి సారించి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సరైన శిక్షణ, క్రమశిక్షణ మరియు కృషి ఉంటే క్రీడల ద్వారా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన క్రీడా నైపుణ్యం కలిగిన ప్రతి యువకుడు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శశికాంత్ రెడ్డి పిలుపునిచ్చారు

## కౌన్సిలర్ల సేవలు వెలకట్టలేనివి

### సేవ కార్యక్రమాలకు ముందుండే వ్యక్తి పార్నపల్లి కిషోర్

### ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:**

పులివెందుల మున్సిపాలిటీలో కౌన్సిలర్లుగ్రామ పంచాయతీలలో, సర్పంచులసేవలు ఎంతో అభినందనీయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవీకాలం పూర్తిచేసుకున్న ప్రజాప్రతినిధులను గౌరవించడం ఆనందదాయకమని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గంలోని సర్పంచ్లు, కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వీరు వార్డులలో, గ్రామాలలో చేసిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. నాలుగో వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ వార్డు ప్రజలకు నీటి సమస్య , ఏర్పడిందంటే తన సొంత నిధులతో నీళ్ల ట్యాంకర్లు పెట్టి నీళ్లు అందించడం జరిగిందన్నారు. అనేక సేవా కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. ఇది స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు సేవను అందించే విధంగా అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా వారిని ఆయన దుశాల వాళ్ళతో పూలహారాలతో సత్కరించి మేమెంటోలు అందజేశారు.

### కోట్లు విలువ చేసే

# వైద్యం కంటే తల్లిపాలు గొప్పవి



**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**
**పాలు దానం చేస్తున్న**
**మాతృమూర్తులకు పాదాభివందనాలు**
**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**ప్రభుత్వాసుపత్రిలో**
**ఘనంగా మదర్ మిల్క్ బ్యాంక్ తొలి వార్షికోత్సవం**

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** ఎంతో మంది పిల్లల్ని కాపాడుతూ తల్లిపాలు దానం చేస్తున్న ప్రతి మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్నట్లు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సీఎస్ఆర్ ఫండ్స్ దాతలు, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జుల హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా మదర్ మిల్క్ బ్యాంకును ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలించారు. అక్కడ పాలు దానం చేస్తున్న మహిళలకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఏడాదిలోనే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినందుకు అక్కడ సిబ్బందిని, వైద్యుల్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ఫండ్స్ తో ఈ మదర్ బ్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇది మూడవ మదర్ మిల్క్ అని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 480 లీటర్లు సేకరించడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాకుండా 4వేల మంది పిల్లలకి అందించారన్నారు. ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడారన్నారు. దీని వలన పిల్లల మరణాలు కూడా తగ్గినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నలుగురికి జన్మనిచ్చిన ఓ మహిళ 5వ కాన్పులో చనిపోయారన్నారు. ఆ బిడ్డ కేవలం 500 గ్రాములు ఉంటే.. ఆ చిన్నారికి ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇచ్చి కాపాడారన్నారు. ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా ఇక్కడి నుంచి తల్లిపాలు దానం చేస్తున్నట్లు చెప్పారు. ఇలా తల్లిపాలు దానం చేసే ప్రతి మహిళకు ఏమిచ్చినా.. రుణం తీర్చుకోలేమని ఇది ఇలాంటి అవకాశం రావడం వారికి కూడా పూర్వజన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు. మదర్ మిల్క్ బ్యాంక్ తరహాలోనే బ్లడ్ బ్యాంక్ ను కూడా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతామ న్నారు. ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. వాటిని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల కంటే శ్రేయస్కరం మరొకటి లేదన్నారు. కోట్లు విలువ చేసే మందుల కంటే.. తల్లిపాలే దివ్యఔషదం అని అభిప్రాయపడ్డారు. దివ్య ఔషదం లాంటి తల్లిపాల లోటును తీర్చేందుకు ఏడాది క్రితం ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జాస్ పరిశ్రమ వారు 50 లక్షలు, ఇతర సిఎస్ఆర్ ఫండ్స్ తో పాటు తాను కూడా 10 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో మూడవ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటైన ఈ కేంద్రం తొలి ఏడాదిలోనే అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఎంతోమంది మహిళలు మంచి మనసుతో పాలు దానం చేస్తున్నారన్నారు. ఒక మహిళ 45 లీటర్లు పాలు ఇచ్చారంటే ఎంతమందికి ప్రాణం పోశారో ఒకసారి అర్థం చేసుకోవచ్చున్నారు. ఇదే




స్ఫూర్తితో మరికొంతమంది మహిళలు పాలు దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఈ కేంద్రం గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని మరికొంత మంది చిన్నారులకు ఈ పాలు అందాలని ఎంపీ ఆకాంక్షించారు. అనంతరం ఎక్కువ పాలు ఇచ్చిన తల్లులకు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్. ఎం.ఓ హేమలత, నోడల్ అధికారులు, సిబ్బందిని ఎంపీ, ఎమ్మెల్యే బహినందించారు. కార్యక్రమంలో డాక్టర్ హరిణి, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ బాబ్జాన్, మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్సులు సునీత, మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, రాధ, ఎం.ఎన్.ఓలు వెంకటసాయి, వెంకట నారాయణ, సెక్యూరిటీ సిబ్బంది సుగుణ, శోభా, జుబేదా, లక్ష్మీప్రసన్న, శ్రీకాంత్, ప్రభు, నాగరాజు, అమర్ నాథ్, ల్యాబ్ టెక్నిషియన్ కామేశ్, నర్సింగ్, ఏ.ఎన్.ఎం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధినాయకత్వం ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేద్దాం

### శ్రమించిన ప్రతి కార్యకర్తను

# గుర్తించుకుంటాం.. గుర్తింపునిస్తాం

**ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో**
**వైయస్ మదన్ మోహన్ రెడ్డి, శశికాంత్ రెడ్డి**

**తొండూరు సూర్య వాస్తవం:** వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డిల అధినాయకత్వ ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేసి పార్టీకి పునర్ వైభవం తెచ్చే విధంగా పనిచేద్దామని తొండూరు మండలం ఇన్చార్జి వైయస్ మదన్ మోహన్ రెడ్డి మరియు జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని ఎస్ ఎస్ సి ఎస్ ఆర్ కళ్యాణ మండపము నందు మాజీ సర్పంచులు మరియు కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మరియు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల గౌరవంతో మరియు నిబద్ధతతో వారు అందించినటువంటి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తొండూరు మండల వైకాపా అధ్యక్షుడు వైయస్ మదన్ మోహన్ రెడ్డి మరియు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి బాటలు



వేశారని అధినాయకత్వ ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్పంచులు మరియు కౌన్సిలర్ల పాత్ర మరువలేనిదని వారిని ఈ సందర్భంగా సన్మానించుకోవడం మంచి పరిణామం అని రానున్న కాలంలో పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుడిగా పని చేయాలని శ్రమించిన ప్రతి కార్యకర్తను గుర్తించుకుని గుర్తింపునందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల మండల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బందికి సత్కారం

**గాండ్లపెంట - సూర్య వాస్తవం న్యూస్** పోలీస్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాల్సిందిగా కదిరి రూరల్ సీఐ నాగేంద్ర సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో దాదాపు ఐదు సంవత్సరాలు పాటు బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై ఇతర పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సిబ్బందికి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సన్మాన సభకు తహసిల్దార్ బాబూరావు, కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఎంపీడీవో రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ నాగేంద్ర మాట్లాడుతూ ఉన్నతాధికారులు అప్పజెప్పిన పనులను సకాలంలో నిర్వర్తించినప్పుడే సిబ్బంది ఉన్నతాధికారుల మన్ననలు పొందుతారని తెలియజేశారు. అదే విధంగా ఇక్కడ లాగే మీరు వెళ్లిన చోట కూడా సకాలంలో మీకు అప్పజెప్పిన పనులను పూర్తి చేసి అధికారులు, ప్రజల దృష్టిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ రామయ్య, పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, బాలాజీ, మురళి, రవి, అనూష, తదితర పోలీస్ సిబ్బందికి దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సుమతి, ఏఎస్ఐ వెంకటరాముడు, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, సిబ్బంది శ్రీనివాసులు, రవుఫ్, భాష తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లో డ్రెస్‌లో కృతి శెట్టి.. కిర్రాక్ లుక్ వైరల్!



తెలుగు సినీ ప్రేక్షకులకు 'బేబమ్మ'గా బాగా దగ్గరైన కృతి శెట్టి, తనదైన నటనతోనూ, అందంతోనూ తక్కువ కాలంలోనే గుర్తింపు తెచ్చుకుంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫోటోలను అభిమానులతో పంచుకునే కృతి, ప్రతీసారి తన డ్రెస్సింగ్ స్టైల్‌తో ఆకట్టుకుంటూనే ఉంటుంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

క్లాస్ మాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా ఆమె ఈ ఫోటోషూట్‌లో మెరిసింది. ఈ లాంగ్ పసుపు గౌన్ ఆమెకు చాలా స్టైలిష్ లుక్‌ను ఇచ్చింది. స్లీవ్‌లెస్ టాప్‌తో కూడిన ఈ డ్రెస్ డిజైన్ ఆమె గ్లామర్‌ను మరింత ఎలివేట్ చేసింది. ముఖ్యంగా డ్రెస్‌కు ఉన్న కట్ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. ఎక్కడా అతిగా అనిపించకుండా, చాలా హుందాగా కనిపిస్తూనే తనలోని గ్లామర్ యాంగిల్‌ను ఈ ఫోటోల ద్వారా హైలెట్ చేసింది. తన హెయిర్ స్టైల్ మినిమమ్ మేకప్‌తో ఆమె సహజ సిద్ధమైన అందాన్ని ప్రదర్శించింది.

ఈ ఫోటోలలో కృతి ఇచ్చిన పోజులు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాయి. కిటికీ పక్కన నిలబడి ఆకాశం వైపు చూస్తున్నట్లుగా ఇచ్చిన స్టిల్స్, ఆమెలోని విభిన్నమైన ఎక్స్‌ప్రెషన్స్‌ను తెలియజేస్తున్నాయి. చెవికి పెట్టుకున్న చిన్నపాటి జుమ్కీలు తప్ప మరే ఇతర భారీ ఆభరణాలు వాడకుండా తన డ్రెస్‌నే హైలైట్ చేసింది.

వైట్ కలర్ హీల్స్ ఆమె మొత్తం కాస్ట్యూమ్‌కు పర్ఫెక్ట్ కాంబినేషన్‌గా నిలిచాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే వేలల్లో లైకులు, కామెంట్లు వచ్చాయి. ఇక ఉప్పెన సినిమాతో ఆమె అందుకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. తొలి చిత్రంతోనే వంద కోట్ల వసూళ్లను సాధించిన హీరోయిన్‌గా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగరాయ్', 'బంగార్రాజు' వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంది. అయితే, గత కొంతకాలంగా ఆమెకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి విజయాలు దక్కలేదు. అయినప్పటికీ, ఆమె క్రేజ్ మాత్రం తగ్గలేదు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళ చిత్రాల్లోనూ అవకాశాలు దక్కించుకుంటూ తన పరిధిని విస్తరించుకుంటోంది. శెట్టి తన దృష్టిని వైవిధ్యమైన పాత్రలపై పెట్టింది.

గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటోంది. కన్నడలో కూడా కొన్ని క్రేజీ ప్రాజెక్టులలో ఆమె భాగమైనట్లు సమాచారం.

ఒక హీరోయిన్‌గా నిలదొక్కుకోవడానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న కృతి, ఒక బలమైన సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది. సోషల్ మీడియా ద్వారా తన ఫాలోయింగ్‌ను నిలబెట్టుకుంటూనే, తనలోని సరికొత్త లుక్స్‌ను ఎప్పటికప్పుడు పరిచయం చేస్తోంది.

# అల్లు అర్జున్ కొత్త సినిమా 'రాకా'



అల్లు అర్జున్ కొత్త సినిమా 'రాకా'. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని దర్శకుడు అట్లీ సినిమా పేరును రివీల్ చేశారు. ఇప్పటివరకూ ఎక్కడా లీక్ కాకుండా బన్నీ పుట్టినరోజున ప్రకటించారు. విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడా బాగా ఆకట్టుకునేలా ఉంది. అల్లు అర్జున్-అట్లీ కాంబోలో తెరకెక్కుతున్న మొదటి సినిమా ఇదే. ఈ సందర్భంగా దర్శకుడు అట్లీ, హీరో అల్లు అర్జున్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్ డే అల్లు అర్జున్ సార్ అంటూ ట్విటర్‌లో రాసుకొచ్చారు. 'రాకా కేవలం సినిమా మాత్రమే కాదు. కొన్నేళ్లుగా నా వెంట మోసుకొస్తున్న భాగం. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఆలోచనతో ఉన్నా.. అది నన్ను పరీక్షించడమే కాకుండా తీర్చిదిద్దేలా చేసింది. ప్రతి సందర్భంలోనూ నాకు తోడుగా నిలిచింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే'నని అట్లీ పోస్ట్ చేశారు.

# 'ఆ వదంతులు నమ్మొద్దు'

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న సినిమా షూటింగ్ రద్దయిందని, ఎన్టీఆర్ కొత్త లుక్ విషయంలో సంతృప్తిగా లేకపోవడంతో షెడ్యూల్స్ నిలిపివేశారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పేర్కొంది. ఈ ప్రాజెక్ట్ గురించి వస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, సినిమా షూటింగ్ రద్దు కాలేదని స్పష్టం చేసింది. ఇప్పుడు తీసుకున్న గ్యాప్ తదుపరి షెడ్యూల్ కోసం సన్నాహాల కోసమేనని పేర్కొంది. 'ఎన్టీఆర్ లుక్ గురించి వస్తున్న వార్తలు కూడా నిరాధారం. ముందే అనుకున్న ప్లాన్ ప్రకారమే అంతా జరుగుతోంది. ఏదైనా సమాచారం ఉంటే తామే ప్రకటిస్తామ'ని మేకర్స్ విజ్ఞప్తి చేశారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం జోర్డాన్ వంటి ప్రాంతాల్లో కీలక షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా యుద్ధ విద్యల్లో శిక్షణ పొందడమే కాకుండా, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా మార్చుకుంటున్నట్లు సమాచారం.





# ఒక్క పరుగు తేడాతో గెలిచిన గుజరాత్

## ... ఉత్కంఠ పోరులో ఢిల్లీ ఓటమి



ఐపీఎల్ 2026లో మరో ఉత్కంఠభరిత మ్యాచ్ అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై థ్రిల్లింగ్ విజయం సాధించింది. చివరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 13 పరుగులు అవసరమైన దశలో, బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి గుజరాత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

చివరి ఓవర్ తొలి బంతికే విప్రాజ్ నిగమ్ ఫోర్ కొట్టడంతో ఢిల్లీ గెలుపు ఖాయమనిపించింది. కానీ, తర్వాతి బంతికే నిగమ్‌ను ఔట్ చేసిన ప్రసిద్ధ్, మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పాడు. నాలుగో బంతిని డేవిడ్ మిల్లర్ సిక్సర్‌గా మలచడంతో సమీకరణం 2 బంతుల్లో 2 పరుగులుగా మారింది. ఐదో బంతికి పరుగు రాకపోవడంతో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. చివరి బంతికి 2 పరుగులు అవసరం కాగా, మిల్లర్ షాట్ మిస్ అవ్వగా.. పరుగు కోసం ప్రయత్నించిన కుల్దీప్ రనౌట్ కావడంతో గుజరాత్ సంబరాల్లో మునిగిపోయింది.

211 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ చివరి వరకు పోరాడింది. కేఎల్ రాహుల్ (52 బంతుల్లో 92) అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును గెలుపు అంచుల వరకు తెచ్చాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (20 బంతుల్లో 41) మెరుపులు మెరిపించినా ఫలితం లేకపోయింది.

గుజరాత్ బౌలర్లలో రషీద్ ఖాన్ 17 పరుగులిచ్చి 3 వికెట్లతో ఢిల్లీని దెబ్బకొట్టాడు. అంతకుముందు, గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 210 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (70), జోస్ బట్లర్ (52), వాషింగ్టన్ సుందర్ (55) అర్ధ సెంచరీలతో జట్టుకు భారీ స్కోరు అందించారు.

# బాక్సింగ్‌లో 8 పతకాలు ఖాయం

## ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్



**ఉలాన్‌బాటర్(మంగోలియా):** ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. ఏకంగా ఎనిమిది మంది బాక్సర్లు ఫైనల్‌కు చేరి పతకాలు ఖాయం చేశారు. ప్రపంచ చాంపియన్ మీనాక్షి హుడా, జైస్మిన్ లంబోరియాతోపాటు మరో ఆరుగురు మహిళా బాక్సర్లు తుదిపోరుకు చేరారు. మహిళల 48కిలోల కేటగిరీ సెమీఫైనల్లో మీనాక్షి 4-1తో థారులాండ్‌కు చెందిన తిప్చా యొద్వరీపై ఘనవిజయం సాధించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఇక 57కిలోల సెమీస్‌లో జాస్మిన్ 3-2తో ఉజ్బెకిస్తాన్ బాక్సర్ నిగినా ఉక్తామోవాపై పోరాడి గెలిచింది. పురుషుల 50కిలోల విభాగం సెమీస్‌లో విశ్వనాథ్ సురేష్ 5-0తో హుతైఫా ఈషిష్(జోర్డాన్)ను చిత్తు చేయగా.. 60కిలోల విభాగంలో సచిన్ 4-1తో థారులాండ్ బాక్సర్ సక్దా రువామ్తమ్‌ను ఓడించి ఫైనల్ చేరాడు. కాగా, ఆకాష్, లోకేష్, నరేందర్, హర్ష్ చౌదరి సెమీ ఫైనల్స్‌లో పరాజయం పాలై కాంస్య పతకాలు సాధించారు.

# ఉత్కంఠ పోరులో సింధు గెలుపు

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్



**నింగ్బో(చైనా):** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పివి సింధు శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు మూడుసెట్ల హోరాహోరీ పోరులో మలేషియా షట్లర్‌ను చిత్తుచేయగా.. లక్ష్యసేన్ తొలిరౌండ్ గండం దాట లేకపో యాడు. ఉత్కంఠ భరితంగా సాగిన మహిళల సింగిల్స్‌లో సింధు 15-21, 21-11, 21-19తో మలేషియాకు చెందిన ప్రపంచ 38వ ర్యాంకర్ వాంగ్-లిన్-చింగ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ సుమారు ఒకగంట ఏడు నిమిషాలసేపు సాగింది. రెండోరౌండ్‌లో సింధు కఠిన పరీక్షను ఎదుర్కోనుంది. 2సార్లు ఛాంపియన్, చైనాకు చెందిన 2వ సీడ్ వాంగ్-జీ-హీతో క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌కోసం పోటీపడనుంది. ఇక మాల్విక బన్సోద్ 10-21, 19-21తో థారులాండ్‌కు చెందిన బూసానన్ చేతిలో, తన్వీ శర్మ 19-21, 14-21తో మలేషియా షట్లర్ చేతిలో పరాజయాన్ని చవిచూసారు. అంతకుముందు జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి ఏకంగా ప్రపంచ 7వ ర్యాంకర్‌ను చిత్తుచేసి ప్రి క్వార్టర్స్‌కు చేరాడు. తొలిరౌండ్‌లో ఆయుష్ శెట్టి 21-13, 21-16తో చైనాకు చెందిన లీ-షీ-పెంగ్‌ను కేవలం 51 నిమిషాల్లోనే చిత్తుచేశాడు. ఇక లక్ష్యసేన్ 12-21, 19-21తో హాంకాంగ్‌కు చెందిన లీ-చెక్-యియు చేతిలో, కిదాంబి శ్రీకాంత్ 21-18, 9-21, 11-21తో సింగపూర్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన లోహ్ కీన్-యెవ్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు.

### అక్రమ కేసులకు భయపడొద్దు

# పోరాటం కొనసాగించాలి - కాకాని

### బెయిల్‌పై విడుదలైన వైఎస్సార్సీపీ నాయకులకు

## కాకాణి గోవర్ధన్ రెడ్డి భరోసా





**పెళ్లకూరు సూర్య వాస్తవం ఏప్రిల్** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు ఇసుక రీచ్‌లో జరుగుతున్న అక్రమ ఇసుక దందాను వెలుగులోకి తెచ్చినందుకు ప్రతీకారంగా కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందని మాజీ మంత్రివర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల అరెస్టయిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు బెయిల్‌పై విడుదల కావడంతో నెల్లూరు పొదలకూరు రోడ్డులో ఉన్న క్యాంపు కార్యాలయంలో వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ సూళ్లూరు పేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య వారందరినీ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి, అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, కానీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గకూడదని సూచించారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మరియు వైఎస్సార్సీపీ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో మరింత ముమ్మరంగా పోరాటాలు కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, మోసాలను ప్రజలకు నిరంతరం తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి

# ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో పుణ్యకార్యం

### - టిడిపి నాయకులు పుత్తా వేణు, శ్రీలక్ష్మి



**సూర్య వాస్తవం - చెన్నూరు:** వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలను, బాటసారులను , రైతు కూలీలను చిన్న వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని సేవా దృక్పథంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అటు స్వచ్ఛంద సేవ సంస్థలు, ఇటు మానవతా దృక్పథంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని రామనపల్లె మాజీ సర్పంచ్ రామన శ్రీలక్ష్మి,, మాజీ ఉపసర్పంచ్ పుత్తా వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గురువేశ్వరరావులు అన్నారు. వారు బుధవారం ఉదయం రామన పల్లె గ్రామం పంచాయతీ ఆధ్వర్యంలో రామనపల్లె శివాలయం వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండుతున్న ఎండలవేళ, పాధచారులను, రైతు కూలీలను, చిరు వ్యాపారులను దృష్టిలో ఉంచుకొని వారి దాహార్తిని తీర్చేందుకు రామనపల్లె గ్రామపంచాయతీ ద్వారా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇలాంటి చలివేంద్రాలు ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి దాహార్తి తీర్చడమే కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా పశువులు, పక్షుల కొరకు తొట్లను ఏర్పాటు చేసి వాటి దాహార్తి తీర్చడం ఆ పుణ్య కార్యమని దాతలు సహకరించి ఇలాంటి ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. వేసవిలో త్రాగునీరు దొరక్క ఎన్నో పక్షులు మృత్యువాత పడుతున్నాయని మనం మనుషుల కోసం ఏ విధంగా మట్టికుండలతో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామో అదేవిధంగా అక్కడక్కడ తొట్లను ఏర్పాటు చేసి వాటిల్లో నీటిని నిలిపినట్లైతే అటు పశువులకు పక్షుల దాహార్తిని తీర్చిన వార మవుతామని వారు అన్నారు. మండుతున్న ఎండలవేళ ఎక్కడైనా ప్రధాన కూడలల్లో మజ్జిగ, త్రాగునీరు అందించడం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడమే కాకుండా వారికి ఎండల ద్వారా ఎంతో ఉపశమనం కలిగించిన వారంమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముండ్ల నరసింహారెడ్డి, పోలిశెట్టి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామికి

# పంచామృతాభిషేకాలు

### ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు

**పులివెందుల - సూర్య వాస్తవం:**



పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి,మధు,గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు

### పార్టీని బలోపేతం చేసేందుకు

# నిరంతర కృషి చేస్తాం

### వై ఎస్ జగన్ అవినాష్ రెడ్డిల నాయకత్వాన్ని సమర్థిస్తాం

### సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం**



వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డిల నాయకత్వానికి మద్దతు తెలుపుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామని సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని ఎస్ ఎస్ సి ఎస్ ఆర్ కళ్యాణ మండపము నందు మాజీ సర్పంచులు మరియు కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మరియు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల గౌరవంతో మరియు నిబద్ధతతో వారు అందించినటువంటి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి బాటలు వేశారని అధినాయకత్వ ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్పంచులు మరియు కౌన్సిలర్ల పాత్ర మరువలేనిదని వారిని ఈ సందర్భంగా సన్మానించుకోవడం మంచి పరిణామం అని రానున్న కాలంలో పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ కార్యాలయం పై దాడి అప్రజా స్వామికం

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం** ఏబీఎన్ కార్యాలయాలపై వైకాపా నాయకులు,శ్రేణులు భౌతిక దాడులు చేయడం, బూతులు మాట్లాడడం అప్రజా స్వామికం,మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమే నని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ప్రజాస్వా మ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేయా లని, ఇలా భౌతిక దాడులు చేయడం, బూతులు మాట్లాడడం సమంజసం కాదన్నారు. వైకాపా శ్రేణుల చర్యను తులసి రెడ్డి తీవ్రంగా ఖండించారు.

# ఉపాధి పనులను పరిశీలించిన పి డి. అధికారి ఆదిశేషారెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె మండలం వేంపల్లె గ్రామపంచాయతీ ఆయన రామిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం పిడి అధికారి ఆదిశేషరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను పెంచాలని అధికారులకు సూచించారు. రామిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్టాగర్డు ట్రైంచు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పని ప్రదేశం నుంచి ఎన్.ఎం.ఎం. ఎస్. ఫోటోలు పంపించే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఆయనతోపాటు ఎంపీడీవో కులాయమ్మ,ఏపీవో పార్వతి, జే ఈ ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియ.

### ఏప్రిల్ 16 నుండి 30 వరకు

# మొదటి విడత జనగణన ప్రక్రియ కొనసాగింపు

**తాసిల్దార్ పి మోహన్ కృష్ణ**



**వేంపల్లె సూర్య వాస్తవం:** రాష్ట్రంలో రెండు విడుదల జరుగుతున్న జనగణన ప్రక్రియ ఏప్రిల్ 16వ తేదీ నుంచి 30 వరకు ప్రారంభం కానుందని తాసిల్దార్ తెలియజేశారు. ఈ ప్రక్రియను జన గణ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి జే.నివాస్ ఆదేశాల మేరకు మొదటి ఏప్రిల్ 16 నుండి 30 వరకు,రెండవ విడత మే 1 నుంచి 30 వరకు జరుగుతోంది. అలాగే ఇల్లు లెక్కింపు, ఇల్లు గణన చేస్తారు. ప్రజల లెక్కింపును ప్రజలే లెక్కిస్తారని దీనిని స్వయ గణన అంటారని కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. రెండో విడతలో భాగంగా ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి ఎనిమిలెటర్లు ఇంటికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుంటారు. అలాగే ఇంటి గణన జరుగుతుంది తదనంతరం వేంపల్లె మండల తహసిల్దార్ పీ.మోహనకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2021 లో జరగాల్సిన విషయం కరోనా కారణంగా వాయిదా వేయాల్సి వచ్చింది కనుక ఈ నెలలో జరుగుతుంది అని తెలిపారు.

### అనాధ వృద్ధాశ్రమంలో

# వృద్ధులకు అన్నదానం

**ఇడుపులపాయ జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** తన తల్లి పోతిరెడ్డి రామలక్షుమ్మ 2 వ వర్ధంతి సందర్భంగా బుధవారం పాత గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి వర్ధంతి వేడుకలు అనాధ ఆశ్రమంలో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భాధ్యతగా అనాధలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి నిఖిలేంద్ర రాయల్, గుర్రప్ప, కొండయ్య, మారుతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )